


# T MEDIA తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు డిజిటల్

తెలుగు దినపత్రిక

2026 జూలై 31 | శుక్రవారం

ఆట • విశేషం • సినిమా

www.tmedia.net.in




## 1 హాకీ ప్లేయర్లకు కాపాయం జెర్సీ..




▶ హాకీ వరల్డ్ కప్ కోసం భారత జట్టు కొత్త జెర్సీలో దర్శనమివ్వనుంది. నెదర్లాండ్స్, బెల్జియం దేశాల్లో జరగనున్న వరల్డ్‌కప్‌లో.. టీమిండియా ప్లేయర్లు కాపాయం రంగు జెర్సీలు ఆడ్డీలు-మనున్నారు. గతంలో ఉన్న బ్లూ కలర్ జెర్సీలను మార్చేశారు. దీనిపై ఇవాళ హాకీ ఇండియా ఓ స్టేట్మెంట్ రిలీజ్ చేసింది. సంప్రదాయ బ్లూ కిట్స్ స్థానంలో.. కాషాయ కిట్స్‌లో భారత మహిళలు, పురుషుల హాకీ ప్లేయర్లు కనిపించనున్నారు. వచ్చే నెల 15వ తేదీ నుంచి హాకీ వరల్డ్‌కప్ టోర్నీ జరగనున్న విషయం తెలిసిందే.

## 2 అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అజింక్యా రహానే



టీమిండియా సీనియర్ క్రికెటర్ అజింక్యా రహానే(38) గురువారం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పారు. ముంబై దేశవాళీ క్రికెట్ నుంచి భారతదేశ గొప్ప టెస్ట్ విజయాల వరకు తనను తీసుకువెళ్లిన క్రికెట్‌కు అజింక్యా అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు భారమైన హృదయంతో తప్పుకున్నాడు. ఆస్ట్రేలియాలో టీమిండియాకు కీలకమైన టెస్ట్ సిరీస్ విజయాలలో ఒకదానిని అందించిన రహానే సోషల్ మీడియా వీడియో ద్వారా తన నిర్ణయాన్ని ప్రకటించాడు. భారతదేశం తరపున 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20లు ఆడిన రహానే తన కెరీర్‌ని ముగించడానికి ఇదే సరైన సమయం అని తెలిపారు.

## 3 కిసహొచ్చిన ఐపీఎల్ అనుభవం..

## ఇంగ్లండ్ టెస్టు కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్



ఐపీఎల్‌లో 18 ఏళ్ళ కోచ్‌గా సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ మళ్లీ బిజీ కానున్నాడు. కోచ్‌గా సుదీర్ఘ అనుభవమున్న ఫ్లెమింగ్ ఇంగ్లండ్ టెస్టు కోచ్‌గా నియమితులయ్యాడు. బ్రెండన్ మెకల్లమ్ రాజీనామాతో ఏర్పడిన ఖాళీ.. న్యూజిలాండ్‌కే చెందిన ఫ్లెమింగ్‌తో భర్తీ చేసింది ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు.. ఊహించనట్టుగానే బెన్ స్టోక్స్ అనంతరం టెస్టు సారథిగా జో రూట్ కు పగ్గాలు అప్పగించింది ఈసీబీ.

## 4 త్రిమూర్తుల వీడ్కోలు..

## భారత టెస్టు క్రికెట్‌లో ఓ శకం ముగిసింది.



భారత టెస్టు క్రికెట్‌కు వెన్నెముకలా నిలిచిన అజింక్యా రహానే సైతం వీడ్కోలు పలికాడు. పునరాగమనం కోసం ఎదురుచూసి విసిగిపోయిన రహానే గుండెనిండా బాధతోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ, చతేశ్వర్ పుజారా లతో కలిసి ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడిన రహానే.. సెలెక్టర్లు యువకులకే ప్రాధాన్యం ఇస్తుండడంతో ఇక వైదొలగడమే మంచిదని ఈ నిర్ణయానికి వచ్చాడు. టెస్టుల్లో టీమిండియా అగ్రస్థానానికి ఎగబాకడం నుంచి విదేశాల్లో చరిత్రాత్మక సిరీస్ విజయాల్లో భాగమైన ఈ మాజీ సారథిని బీసీసీఐ వీడ్కోలు మ్యాచ్ ఆడించకపోవడం అభిమానులను తెగ బాధిస్తోంది.

## 5 'లక్కీ భాస్కర్‌కు సీక్వెల్ ఉంది- కానీ!"




ఫిల్మ్ మేకర్స్ తమ సినిమాలను రెండు పార్టులుగా తీసే ట్రెండ్ ఆచేళ్ల ఎక్కువైంది. బడ్జెట్ రికవరీ, మూవీకి ఉన్న క్రేజీను దృష్టిలో ఉంచుకుని క్లైమాక్స్‌లో సెకండ్ పార్ట్ కు లీడ్ ఇస్తూ, ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసే విధంగా సెకండ్ పార్ట్‌ను తీస్తున్నాయి. అల్లు అర్జున్ లేటెస్ట్ మూవీ 'రాకా' కూడా మొదట్లో సింగిల్ మూవీగానే అనుకున్నప్పటికీ ప్రస్తుతం అది రెండు పార్టులుగా వెలికిరానున్నట్లు సమాచారం.

## 6 ప్రేక్షకులను వెర్రెత్తించే -

## టాప్ 10 కొరియన్ మూవీస్!

"ఆ కొరియన్ డ్రామాలు చూస్తూ రాత్రంతా మేలకోవడం.. పొద్దుకోడానికి పడుకోవడం" ఓ తెలుగు సినిమాలోని డైలాగ్ ఇది. "కొరియన్ చిత్రాలు అంటుకుంటే వదలవు" సినీ లవర్స్ నుంచి వినిపించే మరో మాట ఇది. "మరి, అందులో అంతగా ఏముంటుందట?" అని ప్రశ్నిస్తే "చూస్తే తెలుస్తుంది!" అనే ఆన్సర్ గ్యాప్ లేకుండా వచ్చేస్తుంది! మరి, మీరు కొరియన్ సిల్వర్ స్క్రీన్ డిసిన్ టేస్ట్ చేయాలంటే ఐఎంబీ ర్యాంక్ చేసిన టాప్ 10 మూవీస్ ఇక్కడున్నాయి. ఓ సారి స్వయంగా రుచి చూసి మీరే తెలుసుకోండి "అందులో అంతగా ఏముందో!!"





T MEDIA తెలుగు డిజిటల్

డిజిటల్ న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

- వెబ్ డిజైనింగ్
- న్యూస్ పోర్టల్
- ఈ-పేపర్
- డిజిటల్ మార్కెటింగ్
- సోషల్ మీడియా మేనేజ్‌మెంట్

FOLLOW US

/ T MEDIA TELUGU DIGITAL

www.tmedia.net.in

సంప్రదించండి

79972 99994

tmediadigital@gmail.com

ఖమ్మం - తెలంగాణ

SCAN ME